1

# ఆదివారము

## మత్తయి 21:1-11; 26:6-13;

## మార్కు 11:1-11; 14:3-9; లూకా 19:29-44;

## యోహాను 12:1-19

*"ఆయన వెళ్లుచుండగా తమ బట్టలు దారిపొడుగున పరిచిరి. ఒలీవల కొండ నుండి దిగుచోటికి ఆయన సమీపించుచున్నప్పుడు శిష్యుల సమూహమంతయు సంతోషించుచు ప్రభువు పేరట వచ్చు రాజు స్తుతింపబడును గాక ..."*
*(లూకా 19:36, 37).*

ఏలాంటి దినము! ఏలాంటి వారము! దేవుని కుమారుడు, యేసు, మరణించిన వారములోని మొదటి వారం! దేవుని యొక్క అత్యున్నత పని కలిగిన వారము – సిలువ ద్వారా ఆయన పని! ఇది ప్రపంచమునే మార్చివేసిన వారము మరియు నన్ను కూడా మార్చిన వారము!

వివరములన్నింటిని ఒక చోట చేర్చితే, క్రీస్తు జీవితంలోని 40 దినములకు మించిన విషయాలను మాత్రమే బైబిలు తెలుపుతుంది. కాని ఆయన మరణంనకు సంబంధించిన దైవిక వారము, ఆయన చేసిన ఎన్నో కార్యములను గురించి తెలుపుతుంది. ఈ ఒక్క వారంలో ఆయన ఏమిచేసెనో ఆ విషయాలను తెలుపు క్రొత్త నిబంధన గ్రంథంలోని పుస్తకాలైన మత్తయి, మార్కు, లూకా మరియు యోహాను; సువార్తలలో 3వ భాగము ఈ వారం విషయాలతోనే నింపబడినది. అది యోహాను సువార్తలో సగం భాగముగా ఉన్నది. దీనికి ఇవ్వబడిన సాధారణ స్థలము మనకు ఈ వారము యొక్క ప్రాముఖ్యతను తెలుపుచున్నది.

యేసు తన పరిచర్యలో, ఎక్కువ సమయమును యెరూషలేములో గడపలేదు. కాని ఇప్పుడు, ఆయన యెరూషలేము వెళ్ళుటకు ఆయన మనస్సును సిద్ధపరచుకొన్నాడు (లూకా 9:51). ఆయన తనను తాను అదుపులో పెట్టుకొనియున్నాడు; చనిపోవుటకు యెరూషలేము వెళ్ళాడు.

ఈ సమయములో యేసు ఏమి చేస్తాడు? ఆయన బోధించాడు! సిలువ మీదనుండి కూడా ఆయన బోధిస్తున్నాడు! యూదులు మెస్సీయ[1] కావాలని కోరుకున్నారు; కాని, ఆయన వచ్చినప్పుడు, వారు ఆయనను సిలువ వేసారు! ఒక మెస్సీయను గూర్చిన వారి ఆలోచనాభావమును ఆయన నెరవేర్చలేదు. అయితే మన ఆలోచనలకు సరిపోవునా?

పరిశుద్ధ గ్రంథములోని క్రీస్తును మనము అంగీకరింతుమా?

ప్రపంచమునే మార్చివేసిన ఆ వారములోని ఆదివారమును గూర్చి చూద్దాం. ఈ వారము దినములలో యేసు చేసిన కార్యములు మరియు వాటికి మనము ఎలా స్పందించుతామో అనే దానిపైనే నిత్యజీవము ఆధారపడి ఉంటుంది.

## అభిషేకము

ఆదివారమున తొలి సంఘటన యేసును అభిషేకించడము (మత్తయి 26:6-13; మార్కు 14:3-9; యోహాను 12:1-8). యేసు బేతనియలోని సీమోను ఇంట ఉన్నప్పుడు: "అక్కడ వారు ఆయనకు పస్కావిందు చేసిరి. మార్త ఉపచారము చేసెను. లాజరు ఆయనతో కూడ భోజనమునకు కూర్చున్నవారిలో ఒకడు" (యోహాను 12:2).[2] అప్పుడు మరియ మిక్కిలి విలువైన నూనెతో యేసును అభిషేకించినది. దాని విలువ సుమారు ఒక సామాన్యుని సంవత్సర వేతనమునకు సమానము.

పుచ్చుకొనుట అనే పాఠమును ఇక్కడ మనము చూడవచ్చు. యేసు తన జీవితమంతటిలో ఇవ్వడము అనేది జరిగింది. కష్ట సమయాలలో పుచ్చుకొనుట కంటె ఇచ్చుట సులభము, కాని యేసు రెండింటిని బోధించినాడు.

యూదుల యొక్క నిజ స్వభావము యిక్కడ ఆయన చెప్పిన విధంగానే ప్రదర్శించబడుచున్నది, "యీ అత్తరెందుకు మూడు వందల దేనారములకు అమ్మి బీదలకు ఇయ్యలేదననెను" (యోహాను 12:5). ఇది చాలా ఆశ్చర్యము. అపొస్తలులు[3] యేసును బహిరంగంగానే విమర్శించుటకు ఎలా ఆలోచించారు! యేసును వారు తిరస్కరించడం కఠినమైనది మరియు అగౌరవమైనది.

ఉపకారం చేయడం మనకు మరియు యితరులకు ఆశీర్వాదకరం, కాని యేసుకు పరిచర్య చేయడం, ఉపకారం చేయడం కంటె ఎంతో ముఖ్యమైనది. యేసుకొరకు, యేసుకు ఏవి ఇవ్వబడినవో అవి "వ్యర్థం" కాదని ఆలోచించాలి. యేసు యూదా యొక్క తప్పు వాదనను బహిరంగం చేసి మరియ యొక్క అమూల్యమైన ప్రేమతో కూడిన బహుమతిని గౌరవించాడు. ప్రేమతో యేసుకు ఇచ్చేది ఏమైనను అది ఎల్లప్పుడు చాలా అల్పంగా ఉంటుంది.

ఈ సంఘటనలో మనము కనుగొనే మరొక పాఠము ఏదనగా, నిజమైన స్నేహితులు విలువైనవారు. ముందు, యేసు లాజరును సమాధినుండి లేపాడు (యోహాను 11). ఈ పునరుత్థానము క్రీస్తును సిలువ వేయుటకు యూదులను మరల్చుటకు కారణమైంది. మనయొక్క మంచి పనులు కొన్ని సందర్భములలో ద్వేషించుటకు మరియు హింసించుటకు కారణమగును.

## గంభీరమైన ప్రవేశము

యేసు ఎప్పుడూ, "స్తుతులతో కూడిన స్వాగతం" ఎరుగడు, ఒక దానిని ఆయన ఇక్కడ ఎన్నుకొన్నాడు (మత్తయి 21:1-11; మార్కు 11:1-11; లూకా 19:29-44; యోహాను 12:12-15). యూదులకు రాజుగా ఆయన గాడిద మీద పట్టణం

లోనికి వెళ్ళాడు. అలాగు చేయడంవలన ప్రజలు ఆయనను గూర్చి ఒక నిర్ణయం తీసుకొనుటకు బలవంత పెట్టబడ్డారు. "నన్ను అంగీకరించండి లేదా నన్ను చంపండి!" అని ఆయన చెప్పుచున్నాడు. ఆయన "గంభీరమైన ప్రవేశము" కొరకు చాలా జాగ్రత్తగా ప్రణాళిక వేసుకున్నాడు.

ఎవరూ ఎక్కని గాడిదపిల్ల కొరకు ఆయన ఇద్దరు శిష్యులను[4] పంపించాడు. ఇది ఆశ్చర్యమైనది! గాడిదపిల్ల యొక్క యజమానుడు బహుశా యేసును ఎరిగియుండాలి. లేదా యేసునందు విశ్వసించి ఉండాలి. యేసు "నిరుపేద రాజు" గనుక ఆయన ఒక గాడిదను ఎరువు తెచ్చుకొనవలసి వచ్చింది. సాధారణంగా రాజు దగ్గరకు ప్రజలు వస్తారు, అయితే ఆయనే ప్రజల వద్దకు వెళ్ళెను.

ప్రజలు కొమ్మలను మరియు బట్టలను ఆయన వెళ్ళు దారిలో ఆయన ముందు పరిచారు. వారు "హోసన్నా" అని అరచుచున్నారు. హోసన్నా అనగా "రక్షించు, మేము ప్రార్థిస్తున్నాం" అని అర్థమిచ్చును. ఆనందోత్సాహాలతో కూడిన ఆయన యొక్క ప్రవేశము జెకర్యా 9:9లోని ప్రవచనానికి నెరవేర్పు.

ఆయన యెరూషలేమునకు సమీపించినప్పుడు, ఆయన భావావేశముతో అధిగమించి, ఆయన హృదయం దుఃఖముతో నిండిపోయింది. యెరూషలేము విషయమై ఏడ్చాడు (లూకా 19:41). ఆయనను అంగీకరించని వారికొరకు బిగ్గరగా ఏడ్చాడు. యెరూషలేము ఎప్పటినుండో దేవుడు ఏర్పరచుకున్న పట్టణము. పదివేల జ్ఞాపకాలు సమసిపోతున్నాయి; సమయం సమీపిస్తున్నది. యెరూషలేము పూర్తిగా నాశనం కాబోతుంది (క్రీ.శ. 67–70).

ప్రశాంతంగా యేసు గాడిద మీద పట్టణంలోనికి ప్రవేశించాడు. త్వరలో ఆయనను సిలువవేయబోయే రోమీయులకు ఆయన కార్యములు ఏ మాత్రము బాధించలేదు.

ఆదివారమున అక్కడ కూడి వచ్చిన జన సమూహం గలిలయులు, కాని గురువారం మరియు శుక్రవారం ఉన్నవారు యూదులు, మరియు వారే ఆయన మరణముకొరకు అరచినవారు. సమాధానాధిపతియైన యేసు పట్టణమునకు వచ్చినప్పుడు స్తుతి కీర్తనలతో స్వాగతించబడ్డాడు. ఏదో ఒక రకంగా ఆయన శత్రువులు చర్య తీసుకొనుటకు ఇది వారిని బలవంత పెట్టింది. ప్రపంచం ఆయనను అనుసరించుచున్నదనివారు భావించారు (యోహాను 12:19).

పరిసయ్యులు చాలా భయపడినారు! తన శిష్యులను గద్దించమని లేదా మాట ్లాడ కుండచేయుమని వారు యేసునకు ఆజ్ఞాపించారు. కాని యేసు తిరస్కరించాడ ు. ఆయన శిష్యులు ఆయనను మహిమపరచక ఊరకుండినను, ఈ రాళ్ళు ఎలుగెత్తి ఆయనను స్తుతించియుండేవి (లూకా 19:40). "ఈ స్తుతులతో కూడిన స్వాగతము' ' మరువలేని స్మారక చిహ్నము. యెరూషలేము వినుటకు తిరస్కరించినను, ప్రజలు మాత్రము చూడక మానలేదు.

యేసు "స్తుతులతో స్వాగతం" పొందాడు. అలాంటి స్వాగతం మనం కూడా ఇద్దామా?

*సిలువే …*
*తప్ప మరొక మార్గం లేదు!*

## సూచనలు

[1]“మెస్సీయ” అను పదము “అభిషేకించబడిన” హెబ్రీ పదంనుండి వచ్చింది, ఇది “క్రీస్తు” అను గ్రీకు పదమునకు సమానం (యోహాను 1:41; 4:25). [2]మన సమయమును బట్టి ఈ సంఘటన ఆదివారం సాయంత్రం జరిగింది. రాత్రి 12 ఘంటలకు మనకు రోజు ప్రారంభం అవుతుంది. కాని యూదుల దినము సాయంత్రం 6 ఘంటలకు ప్రారంభం అగును. కావున ఈ భోజనపు విందు ఆదివారం జరిగినది. ఈ సంఘటనను గూర్చి యోహాను కాలక్రమముకు సంబంధించిన ఆచూకీ ఇస్తున్నాడు. (1) పస్కాకు ఆరు రోజులు ముందు యేసు బేతనియకు వచ్చాడు (యోహాను 12:1), మరియు (2) అతని యొక్క గంభీరమైన ప్రవేశము “మరుసటి రోజు” భోజనము తరువాత జరిగింది (యోహాను 12:12). [3]అపొస్తలులు అనగా “పంపబడిన” వర్తమానికులు. దేవుని రాజ్యంను విస్తరించుటలో సహాయపడుటకు యేసు చేత పంపబడిన పండ్రెండుగురు (లూకా 6:13–16). [4]“శిష్యులు” అనగా “వెంబడించువారు” లేక “నేర్చుకొనువారు.’ ’ సాధారణంగా ఈ పదము యేసు యొక్క అనుచరులను గూర్చి కొన్ని సమయంలలో వాడబడింది (మత్తయి 10:1 చూడు).